కర్నూలు | నంద్యాల

వార్త

30 అక్టోబర్ 2025 గురువారం పేజీలు 4


## నగరాన్ని అభివృద్ధిలోఅగ్రగామిగా నిలుపుదాం : మంత్రి టీజీ భరత్

**కర్నూలు, హాస్పిటల్అక్టోబర్ 29 ప్రభాతవార్త :** కర్నూలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుదామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ.12.62 కోట్లతో కొనసాగుతున్న 62 అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి పరిశీలించారు. ఆలస్యమవుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, జాప్యం చేసే కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్నూలుపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రగతిలో కీలకస్థానం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. హైకోర్టు బెంచ్ మంజూరు కావడం నగరానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశంపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు తెలిపారు. ఆ ప్రదేశాల్లోనే స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అలాగే బుధవారపేట మెడికల్ కాలేజీ సమీపంలోని షాపుల తొలగింపుపై న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అమలు దిశగా చర్యలు ప్రారంభించామని చెప్పారు. అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఇ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, పారిశుధ్య అధికారి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష పాల్గొన్నారు



## రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**రుద్రవరం, అక్టోబరు 29, ప్రభావార్తః** భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అదుకుంటుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. బుధవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో మొంథా తుఫాన్కారణంగా దెబ్బతిన్న మొక్కజొన ్న, వరి, బొప్పాయి తోటలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం నుంచి జిల్లాలో సగటు వర్షపాతం 10 సె.మి.కాగ అత్యధికంగా శ్రీశైలం మండలంలో 26 సె.మి.నమోదు అయిందన్నారు. 10 మండలాల్లో భారీ వర్షం కారణంగా 21వాగులు పొంగిపొర్లి కొన్నిచోట్ల రాకపోకలు నిలిచిపోయాయని ఆమె తెలిపారు. తుఫాన్వల్ల పంట నష్టం జరిగిందని ఇప్పటికే 30 శాతం కోత పూర్తి అయిన మొక్కజొన్నలో మిగిలిన 70 శాతం పంట దెబ్బతినే అవకాశం ఉందని ఈనేపథ్యంలో ముఖ ్యమంత్రి అదేశాల మేరకు ప్రతిరైతును ప్రభుత్వం అదుకుంటుందని భరోసా ఇస్తు అధికారులకు వెంటనే పంట నష్టం అంచనా ప్రక్రియన ప్రమాణికంగా చేపట్టాలని అదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు రైతులకు పంట పునరుద్దరణకు సలహాలు ఇవ్వాలని సాధ్యం కానీ చోటనష్టాన్ని లెక్కించి తదుపరి సహాయం కోసం ఆ వివరాలు మూడు నుండి నాలుగు రోజుల్లో ప్రభుత్వానికినివేదికలు పంపాలని గడువు విధించారు. రైతులు అందోళన చెందకుండా క్షేత్రస్థాయిలో వచ్చే రైతులకు సహకరించాలన్నారు. ఆమె వెంట తహశీల్దార్ దోని ఆల్ఫ్రెడ్, వ్యవసాయ అధికారి సుమితి, మండలస్పెషల్ అధికారి యు నాగరాజు, ఎస్ఐ మహమ్మద్ రఫీ, అయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ దెబ్బతో..జలప్రళయం..!

- లోతట్టు ప్రాంతాలు వరదనీటితో ప్రజలు విలవిల
- ఎబిఎం, ఎస్పీజిపాలెం, ఇందిరానగర్, ఏకలవ్యగనర్, సాయిబాబ కాలనీలలో వర్షపునీరు అధికం
- కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఉదృత్తంగా ప్రవహించిన మొంథా తుపాన్ ప్రభావం
- సిద్దాపురం అలుగు భవనాశి విఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటితో స్థంభించిన రాకపోకల బంద్



**ఆత్మకూరు,అక్టోబర్29,ప్రభాతవార్త:** మొంథా తుపాన్ దెబ్బతో ఆత్మకూరులో ఒక్కసారిగా జలప్రళయం ప్రజలపై వచ్చినట్లు కనిపించింది. తెల్లవారి చూసే సరికి కాలనీలు, రోడ్లు, చెరువులు, కుంటలు, వాగులు, నదులు, ప్రాజెక్టులు ఉప్పొంగి ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం ఆత్మకూరు – దోర్నాల వెళ్లే ఘాట్ రోడ్డులో నల్లమల అటవీ ప్రాంతంలో గత రాత్రి నుంచి ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ రాము, రూరల్సిఐ సురేష్కుమార్రెడ్డి,ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డి పర్యవేక్షణలో రాకపోకలు బంద్ చేశారు. శ్రీశైలం విజయవాడ, దోర్నాల, అమరావతి, ఒంగోలు, మార్కాపురం వెళ్లే వాహనాలను నంద్యాల మీదుగా పోలీసు అధికార యంత్రాంగం మళ్లించారు. మండల పరిధిలోని శ్రీపతిరావుపేట, ఇందిరేశ్వరం, వడ్లరామాపురం, కురుకుంద, ముష్టపల్లి, పెద ్దఅనంతాపురం, సిద్దాపురం అలుగు గ్రామాలలో ఉదృత్తంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగి గ్రామీణ



ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పంట నష్టం వాటిలింది. ప్రజలకు అన్ని కావాల్సి న మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా మొంథా తుపాన్ల జిల్లా ఉన్నాతాధికారుల ఆదేశాలతో ప్రజలకు కావాల్సి న మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ అధికార యంత్రాంగం తీసుకున్నారు. ఆత్మకూరు మున్సి పల్ కమీషనర్ రమేష్బాబు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే మున్సి పల్ కార్మికులతో లోతటు ప్రాంతాలలో నిలిచిన వరదనీటిని, డ్రైనేజి కాల్వల ద్వార పంపించే విదంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేసుకోని విది నిర్వహనలో ముందుకు వెళ్లారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల రాకపోకలను డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో సిఐ రాము, రూరల్ సిఐ సురేష్కుమార్రెడ్డి, ఎస్ఐ వెంకట నారాయణరెడ్డిలతో ఉదృతం ప్రవహించే వాగుల వద్ద ప్రజలను అప్రమత్తం చేశారు. రెవెన్యూశాఖ మండల తహశీల్దార్ రత్నరాధిక పర్యవేక్షణలో విఆర్ఓలు, సచివాలయ సిబ్బం దిని అప్రమత్తం చేసి ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, పునరావాస కేంద్రా లపై ఎప్పటికప్పుడు రెవెన్యూశాఖ ఆధ్వర్యం లో కొనసాగించారు. ఆర్డిఓ నాగజ్యోతి ఆధ్వర్యంలో అన్ని మండలాల ప్రజా సమ్యలపై పర్యవేక్షణ చేశారు. మొంథా తుపాన్తో జలప్రళయం తట్టుకునే విదంగా ధైర్యం కల్పిస్తు అధికార యంత్రాంగం పనిచేస్తుందని విషయం గుర్తు చేస్తూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కలి ్పంచారు. పట్టణం లో ఎస్పీజి, ఎబిఎం పాలెం, ఇందిరానగర్, రహ్మత్నగర్, గరీబ్నగర్, ఏకలవ్యనగర్, లక్ష్మినగర్ కాలనీలలో వరదనీరు అధికంగా ప్రవహించింది. విఆర్ఎసీ ్ప డ్యామ్ 3గేట్లు ఎత్తడంతో కురుకుంద, వడ్లరామాపురం



గ్రామీణ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి భవనాశి వాగు ఉదృత్తంగా ప్రవహించింది. నల్లమల ఘాట్ రోడ్డులో రాత్రివేళ సమయం లో ప్రయాణం చేసిన వాహనదారులకు ప్రయాణలకు శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో వాహనదారులకు, ప్రయాణికులకు అధికారులతో కూటమి నాయకులతో బోజనం, మౌళిక సదుపాయాలు కలి ్పంచారు. ఉదృతంగా ప్రవహిస్తున్న మొంథా తుపాన్తో ఆత్మకూరు



## పోలీస్ క్రీడాకారునికి ఎస్పీ అభినందనలు

**: ఆల్ ఇండియా పోలీస్ జూడో గేమ్స్ లో ప్రతిభ**



**కర్నూలు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ గేమ్స్లో కర్నూలు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు విభాగానికి చెందిన ఆర్ఎస్సై పి. కల్పన ప్రతిభ కనబరిచింది. 2025 అక్టోబర్ 8 నుంచి 16 వరకు జరిగిన ఈ పోటీల్లో ఆమె ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్నారు. పెంకాక్ సిలాట్లో వెండి పతకం, కరాటేలో కాంస్య పతకం సాధించారు. ఆమె విజయాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం అభినందించారు. "కల్పన కృషి, క్రమశిక్షణ ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణ. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లా పోలీసు శాఖకు గౌరవం తేవాలి" అని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ జావేద్ పాల్గొన్నారు.



# ఒరిగిన వరి..!

- రైతు గుండె జారి..చేతికొచ్చిన పంట చేజారి..
- పరిశీలించిన జిల్లా శాస్త్ర వేత్తలు..



**కోసిగి, అక్టోబరు 29, ప్రభాతవార్త** రాష్ట్రం అంత హడలెత్తిస్తున్న మొంథా తుఫాన్ దెబ్బకు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది.. మూడు రోజులుగా తుఫాన్ప్రభావంతో కోసిగి మండలంలోని నదీతీర గ్రామాలైన తుమ్మిగనూరు, సాతనూరు, అగసనూరు, కడదొడ్డి ప్రాంత పంట పొలాలనుఅతలాకుతలం చేసింది..మూడు రోజుల పాటు తుఫాన్ ప్రభావం ఉందనీ ప్రభుత్వాధికారులు ఓ వైపు ప్రజలను అప్రమత్తం చేస్తున్నావరి రైతులకు మాత్రం చేతికొచ్చిన పంట ఎక్కడ చేజారి పోతుందోనని భయం వెంటాడింది.. ఇప్పటికే పలు చోట్ల వరి పంట పక్కకువాలి, ఒరిగిపోయింది.. మరికొన్ని చోట్ల అక్కడక్కడ నీటి మునిగింది.. అయితే బుధవారం రాత్రి వరకు పెద్దగా చెప్పుకోదగ్గ వర్షపాతం ఈ ప్రాంతంలో నమోదు కాలేదు.. అయినా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట కురిసిన వానలకు ఒరిగిపోయినట్లు రైతులు వాపోయారు..

**పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు:** మొంథా తుఫాన్ ప్రభావంతో ఒరిగిన పంటలను కర్నూలు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత, వైఎస్.సతీష్కుమార్,ఆదోని సహాయ సంచాలకులు బాలవర్ధన్ రాజు, కోసిగి వ్యవసాయాధికారి వరప్రసాద్లు బుధవారం కోసిగి మండలంలోని తుమ్మిగనూరు, అగసనూరు, సాతనూరు, కడదొడ్డి గ్రామాలల్లోని పంటలను పరిశీలించారు..ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు సుజాతఇతర అధికారులు మాట్లాడుతూ మూడు రోజులుగా కురిసిన వర్షానికి వరి పంట నేల కొరడం జరిగిందన్నారు.. అందుకు గానూ రైతులు వరి మళ్లల్లో నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా బయటికి వెళ్లే మార్గం చేసుకోవాలనా ్నరు.. వరిపైరు నేలకు ఒరిగినప్రాంతంలో పనులుగా కట్టినట్లయితే పైరు కింద పడకుండ, నీటిలో తడవకుండా ఉంటుందన్నిరు..దీంతో మెషిన్ ద్వారా కోత కూడాసరిగా చేసుకోవచ్చాని, అలాగే బిపిటి 5204 రకం కోత దశలో ఉన ్నట్లయితే కురుస్తున్న వర్షాలకు మొలకలు రాకుండా రంగుమారకుండా ఉండటానికి ప్రాపి కొనజాల్ను లీటర్ నీటికి ఒక మి.మి లేదా లీటర్ నీటికి రెండు మి.మి హేక్సా కొనజోలు తెగులు మందును పిచికారీ చేయాలని రైతులకు సూచించారు..నీట మునిగిన పంటను సంరక్షించుకునేందుకు మొలక రాకుండా ఉండేందుకులీటర్ నీటికి 50 గ్రాములు చొప్పున కల్లు ఉప్పును కరిగించిన ద్రావాణాన్ని పిచికారి చేయాలని సూచనలు చేసారు.. ముఖ్యంగాపంట నష్టం జరిగిన్లయితే సంబందిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్పాటిల్ ఈరన్న, గ్రామపెద్దలు పాటీల్ గోపాల్, రంగస్వామి, హనుమేష్, వ్యవసాయ సిబ్బంది మధు, హనుమంతునాయక్, విఆర్వో ఆలీఫ్, గ్రామ రైతులు పాల్గొన్నారు..



# తుఫాన్.. రైతు కంట కన్నీరు..!



- 173 మిమీ వర్షపాతం
- రాళ్ళవాగు మూసిపోవడంతో ప్రధాన రహదారి వెంట వర్షపు నీరు
- ప్రాథమిక అంచనలో నీటి మునిగిన600 ఎకరాల వరి పంట
- పరిస్థితిని పరిశీలించిన జేసీ కార్తీక్
- చెంచులకు అహారాన్ని పంపిణీ చేసిన తెదేపా నాయకులు
- సీపీ, ద్వారకా నగర్లోని లోతట్టు ప్రాంతాలోని గృహాలోకి నీరు
- నీట మునిగిని నిత్యావసర వస్తువులు
- వీబీఅర్లో 16.32 టీఎంసీ నీరు

**వెలుగోడు, అక్టోబరు29,ప్రభాతవార్త** అంధ్ర రాష్ట్రానికి కుదిపేసిన మొంథా తుఫాన్ వెలుగోడు మండలంలోని మంగళవారం రాత్రి నుంచి కుసిరిన భారీ వర్షానికి మండలంలోని రైతుల కంట కన్నీరు మిగిల్చింది. వెలుగోడు భారీ కురిసిన వర్షం 173 మిమీ వర్షపాతంగా నమోదు అయినట్లు తహసీల్దారు శ్రీనివాస గౌడ్ తెలిపారు. భారీ వర్షానికి మండలంలో సుమారు 600 ఎకరాలలో వరి పంట నీటి ముగిందని ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ఏఓ స్వాతి తెలిపారు. వర్ష తగ్గిన తరువాత సిబ్బందితో కలిసి పూర్తి స్థాయిలో పంట నష్టం వేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని రాళ్ళవాగు పూర్తిగా ముసుకొని పోవడంతో వరద నీరు బయటకు వెళ్ళడానికి వాగు లేక పోవడంతో వెలుగోడు ప్రధాన రహదారి అయిన అత్మకూరు-నంద్యాల రహదారి పైకి చేరి ప్రజలు, ద్విచక్రవాహనాల రాకపోకలు అగిపోవడం జరిగింది. దీంతో పట్టణంలోని సీపీ, ద్వారకా నగర్, కొమ్ముపాల్లెం, కాలేజ్ బైపాస్, సాహెబ్, అరుగుల లోతట్టు ప్రాంతాలలో భారీగా వరదనీరు చేరడం రహదారులు జలమయమయ్యాయి.అలాగే పలు చోట్ల గృహాలోకి నీరు చేరి నిత్యావసర వస్తువులు, పలు దుకాణాల్లో నిల్వ చేసుకున్న వస్తువులు పూర్తిగా నీటి మునిగాయి. విషయం తెలుసుకున్న తహసీల్దారు, ఎంపీడీఓ మధుసుధన్రెడ్డి, తెదేపా శ్రీశైల నియోజకవర్గ సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మండ్లశంకర్రెడ్డి, తెదేపా నాయకులు మోమిన్ రసూల్, ఖలీల్ అ ప్రాంతానికి చేరుకొని జేసీబీ సహాయంతో రహదారి వెంట ముసుకొని పొయిన కాల్వలను వెడల్పు చేసి వరదనీటి బయట మళ్ళించారు. దీంతో పరిస్థితి కొంతమేరకు అదపులోకి వచ్చి వరదనీరు తగ్గుముఖం పట్టింది. పరిస్థితిని పరిశీలించడానికి నంద్యాల జాయింట్ కలెక్టర్ కార్తీక్ వెలుగోడు చేరుకొని మండల స్థాయి అధికారులతో మాట్లాడి విషయాన్ని తెలుసుకున్నారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని పలు సూచనాలు, సలహాలు ఇచ్చి, ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద పికెట్ను వీఅర్ఏలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భారీగా కురిసిన వర్షానికి వెలుగోడు తెలుగుగంగ జలాశయంలో 16.32 టీఎంసీలకు నీటి నిల్వ చేరుకుంది. వీబీఅర్ పూర్తి సామర్థ్యాం 16.95 టీఎంసీలు ఉండడంతో నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షంతో జలాశయంలోకి సుమారు 11వేల క్యాసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో వీబీఅర్ పూర్తి సామర్థ్యానికి చేరుకుంటుందని గంగ అధికారులు స్పిల్వేగేట్లు ఎత్తి గాలేరు నదికి 7400 క్యాసెక్కుల నీటి, మెయిన కెనాల్కు 1100 క్యాసెక్కుల నీటిని కింది విడదల చేయడం జరిగిందని తెలిపారు. దీంతో బోయరేవుల, మాధవరం గ్రామాలోకి వెళ్ళే వంతెన వద్ద ఉధృత్తంగా నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయ్యాయి. అలాగే మంచినీళ్ళ వాగు ఉగ్రరూపం దాల్చడంతో వేల్పనూరు, రేగడగూడూరు, గడివేముల, నందికొట్కూరు రాకపోకలు నిలిచిపోయ్యాయి. పట్టణ శివారులోని గండిపేట సమీపంలో నివాసం ఉన్న చెంచుల గృహాలు వరదతో ముద్ద అవడంతో వారిని పుణరావాస కేంద్రానికి తరలించి అహారాన్ని అందించాలని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి అదేశాలతో స్థానిక తెదేపా నాయకులు అహారాన్ని పంపిణీ చేయడం జరిగింది.






# తుపాన్తో.. అంతరాయం..!



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబరు29,ప్రభాతవార్త :** మొంథా తుపాన్ ప్రభావంతో శ్రీశైలంకు హైదరబాద్ నుండి,దోర్నాల వైపు నుండి రాకపోకలు అంతరాయం ఏర్పడింది.హైదరబాద్ నుండి శ్రీశైలంకు వచ్చే వాహనాలకు డ్యాం సమీపంలో కొండరాళ్లు విరిగిపడడంతో రాకపోకలు నిలిచిపోయాయి.వీటిని తొలగించేందుకు స్థానిక టుటౌన్ సిఐ చంద్రబాబు సిబ్బందితో కలసి సంఘటన స్థలికి చేరుకోని జెసిపి సహాయంతో బండరాళ్లనుతొలగించడంతో రాకపోకలు ప్రారంభ మయ్యాయి.అదే విధంగా ప్రకాశం జిల్లా దోర్నాల వైపు నుండి శ్రీశైలంకు వచ్చే వాహనాలకు చెంచు గిరిజన గూడేం తుమ్మలబైలు ఘాట్ రోడ్డులో కొండచేరియలు విరిగిపడి చెట్లు అడ్డుపడంతో వాటిని తొలగించే క్రమంలో వాహనాలను దోర్నాల్లోనే నిలిపివేయడం జరిగింది.శ్రీశైలం నుండి దోర్నాల వైపు వేళ్లే వాహనాలను శిఖరం అటవీశాఖ చెక్పోస్టు వద్ద నిలిపివేశారు.వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో విషయం తెలుసు కున్న శ్రీశైలదేవస్థా నం ఈఓ ఎం.శ్రీనివాసరావు అక్కడికి చేరుకోని భక్తులకు ఇబ్బందలు లేకుండా వారికి ఉదయం పులిహోరాతో పాటు అల్పాహరంగా ఉప్మా,మధ్యాహ్నం బిస్కెట్లును, సాంబారన్నం,పెరుగు అన్నంను పంపిణి చేసారు .శ్రీశైలంలోని పాతళగంగ వద్ద కొండచేరియలు విరిగిపడ్డాయి.సమీపంలో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.లింగాలగట్టు చిన్న బ్రిడ్జి వద్ద వర్షం నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది. అటవీ శాఖకు చెందిన నివాసం గోడ కూలిపోయింది. దోర్నాల నుండి వచ్చే వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఎట్టకేలకు పున రుద్ధరించారు.తుపాన్ ఎడతేరిపి లేకుండా కురుస్తుడడంతో శ్రీశైలం,సుండిపెంట కాలనీల్లో రోడ్లన్ని జలమయంతో పొంగి పొర్లుతున్నాయి.





## గాజులదిన్నె ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్



**గోనెగండ్ల, అక్టోబరు, 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ప్రాజెక్టు వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు,జలాశయం నీటి నిల్వ స్థాయి,సాగు కాల్వల నిర్వహణ పనులు,మరమ్మతులను పరిశీలించారు.కలెక్టర్ డా.ఏ.సిరి మట్లాడుతూ జీడీపీ అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు.4.5టిఎంసి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టిఎంసి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ఎత్తు విస్తీర్ణం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు,ఇంకా కొన్ని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక అగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్,ఇరిగేషన్ ఎస్ఈ బలచంద్రరెడి ్డ,హెచ్ ఎన్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ముంచేసిన మొంథా తుఫాన్

**- కాలనీలు జలమయం - రాకపోకలకు అంతరాయం - చేతికొచ్చిన పంట నీటిపాలు**

**కొత్తపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలం మొంథా తుఫాన్‌తో అతలాకుతలం అయింది. మంగళవారం ఉదయం నుండి గురువారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి మండలంలో వాగులు పొంగి పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాలు, కాలనీలు జలమయం అయ్యాయి. ప్రముఖ క్షేత్రాలైన కొలనుభారతి, సంగమేశ్వరం క్షేత్రాలకు వెళ్లెందుకు అంతరాయం ఏర్పడింది. మొక్కజొన్న పంట కోతకోసి అరబెట్టిన విత్తనాలు వర్షంలో తడిసి నష్టం వాటిల్లితుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లెదారిలో పెద్దవాగు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శివపురం నుంచి జానాలగూడెం వరకు 12 గ్రామాలకు, కొత్తపల్లె మండల కేంద్రానికి ఆత్మకూరు పట్టణానికి రాకపోకలు అగిపోయాయి. అలాగే దుద్యాల ఇసుక వాగు పొంగడంతో కొప్పెరంచ, నాగంపల్లి, ఎదురుపాడు, జడ్డువారిపల్లి గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాంతో పూర్తిగా కొత్తపల్లి మండల కేంద్రం అష్టదిగ్బంధంలోకి చేరింది. పాములపాడు మండలంలోని చెలిమిల్ల వద్ద భవనాశి వాగు ఉధృతిరోడ్డుపై ఎక్కిపారడంతో కొత్తపల్లి మండలం పాములపాడు మండలం మధ్య రాకపోకలు ఆగిపోయాయి. దీంతో కొత్తపల్లె మండలానికి రాకపోకలు ఆగిపోయాయి.





**చేతికొచ్చిన పంట నీటిపాలు:** మండలంలోని దుద్యాల, పెద్దగుమ్మాడాపురం, శింగరాజుపల్లి గ్రామాల్లో ఆరబెట్టిన మొక్కజొన్నలు నీటిలో తడిశాయి. నష్టం తప్పదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎదురుపాడు గ్రామంలో 200 ఎకరాల్లో సాగుచేసిన ఉల్లిపంటలు నీటిలో మునిగాయని ఉల్లి కుళ్లిపోతుందని అవేదన చెందుతున్నారు. **కాలనీలు జలమయం:** మండలంలోని దుద్యాలగ్రామ సమీపంలో భవనాశి వాగు పొంగడంతో ముస్లీం కాలనీ జలమయం అయింది. ఇళ్ళలోకి నీరుచేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సింగరాజుపల్లి, కొత్తపల్లి, మునలిమడుగు, గువ్వలకుంట్ల గ్రామాల్లో రహదారులు జలమయం అయ్యాయి.

## అందోళన వద్దు...ఆదుకుంటాం - ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నివిధాలుగా ఆదుకుంటామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మహానంది మండల పరిధిలోని నందిపల్లె గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన కాలనీలను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డితో సమస్యలపై చర్చించారు. అందరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కెసి కెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి, మండల టిడిపి నాయకులు బుడ్డారెడ్డిగారి శ్రీనివాసరెడ్డి, డీలర్ శ్రీనివాసరెడ్డి, తాలూక ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, చెన్నయ్య, పాల్గొన్నారు.

## కేంద్రం మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**- బ్రహ్మనందాచారి**



**బనగానపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన శ్రీజెకెఆర్ సంఘం అధ్యక్షుడు శ్రీజెఎస్ఎస్ బ్రహ్మనందాచారి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్రానికి వచ్చిన మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొంథా తుఫాన్ వల్ల రైతులకు పంట నష్టం, ప్రజలకు అస్తినష్టం కలిగించిన మొంథా తుఫాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష పార్టీల నాయకులు కేంద్రం దృష్టికి తెచ్చి అధిక నిధులు తేవడానికి కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతులను, అన్నివర్గాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అదుకోవాలని ఆయన కోరారు. మొంథా తుఫాన్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## విఆర్ఎస్‌సి వాగు ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

**కొత్తపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:**



మొంథా తుఫాన్ కారణంగా ఆత్మకూరు పట్టణం నుంచి కొత్తపల్లి మండల పరిధిలోని దుద్యాల గ్రామానికి వెళ్లె దారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వి ఆర్ ఎస్ పి వాగును బుధవారం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ప్రజలేవరు అందోళన చెందవద్దన్నారు. వాగు ఉధృతి పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలేవరు బయటకు రావద్ద న్నారు. ప్రజలకు కావాల్సిన సదుపాయాల కల్పించాలని అధికారులను అదేశించారు. ఎమ్మెల్యే వెంట పగిద్యాల కన్వీనర్ పలుచాని మహేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**: బాధితా రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, అక్టోబరు29, ప్రభాతవార్త;** మొంథా తుఫాన్ వల్ల నష్టం జరిగిన పొలాలను బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పరిశీలించారు. మండలంలోని కొర్రపోలూరు, పెసరవాయి, కరిమద్దెల గ్రామాల్లో పొలాలను క్షేత్ర పరిశీలన చేశారు. ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంటలు, మొలకెత్తిన మినుముల పంటలు నష్టపోవడం, గ్రామాల్లో ఇంటి మిద్దెలు కూలిపోయిన ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించి, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటలు నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. పంట నష్టపరిహారానికి, పంట కొనుగోలుకు ఈ పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. రైతులందరూ గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో పంట నమోదు వివరాలను తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఏఓ పవన్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## బాధితా కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**మంత్రాలయం, అక్టోబరు29, ప్రభాతవార్త;** మండలంలోని ఎం.తాండ గ్రామానికి చెందిన బల్లేష్ నాయక్ కుటుంబ సభ్యులకు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. వాలంటీర్‌గా పనిచేసిన బల్లేష్ నాయక్ గతకొద్ది రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితా కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీరి వెంట వైసీపీ నాయకులు నారాయణనాయక్, వీరేష్‌నాయక్, అమ్రేష్‌నాయక్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : డా. కె.వేణుగోపాల్




**కర్నూలు, అక్టోబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బి.క్యాంపు, కర్నూలు నందు మత్తుపదార్థాలు వ్యసనం పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విలువైన జీవితం కోల్పోవాల్సి వస్తుందన్నారు, మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో మాదక ద్రవ్యాల వాడకం ఒకటని, పెరుగుతున్న ఆధునిక జీవన శైలి, ఒత్తిడితో చాలా మంది యువత డ్రగ్స్ వాడకానికి బానిసలవుతున్నారని తెలియ చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత మరియు సమాజం మీద పడుతున్న దుష్పలితాలను వివరించారు. .యువత డ్రగ్స్ అమ్ముతున్న విషయం తమ దృష్టికి వస్తే వెంటనే సమాచారాన్ని పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని,మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పి సరళా దేవి మాట్లాడుతూ, యువత చదువుకునే వయసులో చదువు పై మాత్రమే మనసు లగ్నం చేయాలనీ, విరామ సమయంలో క్రీడలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని, ఇంటి వద్ద కుటుంబ సభ్యులు, మిత్రుల తో సమయం గడపాలని, చడు స్నేహాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముంపుప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహానంది, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ వల్ల నీటమునిగిన ప్రాంతాలను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పరిశీలించారు. బుధవారం మహానంది మండల పరిధిలోని నందిపల్లె గ్రామంలో పాలేరువాగు నీరు ఇళ్ళలోకి చేరడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ సమస్య వచ్చిన స్థానిక అధికారులను అశ్రయించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో విశ్వనాథ్, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడిఓ మహమ్మద్ దౌలా, ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు కామేశ్వరరావు మృతి బాధాకరం

**- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, అక్టోబరు29, ప్రభాతవార్త;** టీడీపీ సీనియర్ నాయకుడు కామేశ్వరరావు మృతి బాధాకరమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండలంలోని కొర్రపోలూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కామేశ్వరరావు బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని కామేశ్వరరావు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. కామేశ్వరరావు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.

## రూ.14.70 లక్షలు పలికిన కుంకనూరు దినసరి కూరగాయల మార్కెట్ వేలం

**దేవనకొండ, అక్టోబరు29, ప్రభాతవార్త;**

మండల పరిధిలోని కుంకనూరు గ్రామ పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాట డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, గ్రామ సర్పంచ్ వీరమ్మ, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌సింగ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద బుధవారం చేపట్టారు. 2025-26 సంవత్సరానికి సంబంధించిన వేలం పాట నిర్వహించగా రూ.14.70 లక్షలు వేలం పాటను రమేష్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు. గత ఏడాది రూ.8.70 లక్షలు పలికిన వేలం పాట ఈసారి రూ.14.70 లక్షలు పలికినట్లు వారు తెలిపారు.

## హొళగుంద ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడలక ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిని కోరిన టీడీపీ నాయకులు**



**హొళగుంద, అక్టోబరు29, ప్రభాతవార్త;** హొళగుంద మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని హొళగుంద మండల టీడీపీ పార్టీ నాయకులు గోవింద్‌గౌడ్, అబ్దుల్ సుభాన్, ముద్దనగౌడ్, మొయిన్, వలిబాషా, జాకీర్, బి.అబ్దుల్ రెహమాన్, ఎహసేన్‌పీరా కోరారు. ఈ మేరకు బుధవారం ఆలూరులో టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ హొళగుందలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో దాదాపు 40 వేల జనాభాకు వైద్యసేవలు అందుతున్నాయన్నారు. జనాభా క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తే మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆసుపత్రి విస్తరణకు తగినంత భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, స్థానికులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రతిపాదనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. కావునా ఆసుపత్రి అప్‌గ్రేడ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఆసుపత్రి అప్‌గ్రేడ్ చేయానలి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుసేన్‌పీరా, ఇలియాస్, సుభాన్, తాహెర్ పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**మంత్రాలయం, అక్టోబరు29, ప్రభాతవార్త;** మొంథా తుఫాన్ తీవ్రత వల్ల దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి జీరాగణేష్, ఏరువాక కేంద్రం నుంచి ప్రాథమిక శాస్త్రవేత్త పి.సుజాతమ్మ, సతీష్‌లు పంట పొలాలను పరిశీలించారు. ప్తి, వరి పంటలను పరిశీలించి నష్టం వివరాలను రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కింద పడిన వరి పంటలో రంగు నాణ్యత కోసం ప్రోపినోజోల్ ఒక లీటర్ నీటికి కలిపి ఎకరానికి 200 ఎం.ఎల్. పిచికారి చేయాలన్నారు. అలాగే కింద పడిన గింజలు మొలకెత్తకుండా 50 గ్రాముల కల్లు ఉప్పును లీటర్ నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలన్నారు. వరి పంట 210 ఎకరాల్లో పంట నష్టమైనట్లు ప్రాథమిక అంచనా వేశారు. పత్తి పంట దిగుబడిని సీసీఐకి అమ్మే రైతులు రైతుసేవా కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపుతామన్నారు. వీరి వెంట వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

## అమరవీరుల సంస్మరణలో ఉచిత మెడికల్ క్యాంప్




**ఎమ్మిగనూరు. అక్టోబర్ 29 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణం లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు డిఎస్పి ఎం భార్గవి మర్రివాడ నేతృత్వంలో ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఎం భార్గవి మర్రివాడ బుధువారం మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ యంత్రాంగం మరియు వారి కుటుంబాలకు ఉచితంగా హెల్త్ చెకప్ ఏర్పాటు చేశామని ఇందులో ముఖ్యంగా పోలీస్ కుటుంబాలకి కర్నూలుకి చెందిన కిమ్స్ హాస్పిటల్, ఆర్కే హాస్పిటల్, ఎమ్మిగనూరు ఆపిల్ డయాగ్నస్టిక్ సెంటర్ ఎమ్మిగనూరు వారి సహకారంతో బ్లడ్ టెస్ట్, ఈసీజీ 2డి ఎకో తోపాటు కార్డియాలజీ డాక్టర్ కన్సల్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 300 మంది హెల్త్ చెకప్ చేపించుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయడానికి వచ్చిన డాక్టర్స్ కు ప్రత్యేకంగా కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మరియాన్నో జరుపుకోవాలన్నారు.

## బుడ్డల మార్కెట్లో అగ్ని ప్రమాదం

**ఎమ్మిగనూరు రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

పట్టణంలో వ్యవసాయ బుడ్డల మార్కెట్ యార్డ్ లో గోనె సంచుల దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. బుధవారం విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్, వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చిన వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన మార్కెట్ చేరుకుని మంటలు అదుపు చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ చేరుకున్న భాస్కర్ల చంద్రశేఖర్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ప్రమాద స్థలాన్ని చేరుకుని ఎలా జరిగిందో తెలుసుకొని వారు పరిశీలిస్తామని అన్నారు.

## ప్రమాదకరంగా వాగులు దాటొద్దు




**కొత్తపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లె దారిలో పెద్దవాగు దుద్యాల గ్రామం నుంచి ఆత్మకూరుకు వెళ్లె విఆర్ఎస్‌పి వాగును ప్రమాదకరంగా దాటవద్దని తహశీల్దార్ ఉమారాణి అన్నారు. తుఫాన్ ప్రభావంతో రహదారిపై పొంగుతున్న వాగులను బుదవారం ఆమె పరిశీలించారు. అలాగే గువ్వలకుంట్ల గ్రామం చెరువు నీటి ఉధృతిని పరిశీలించారు. మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షానికి దుద్యాల గ్రామంలో ఇస్కవాగు పొంగడంతో ముస్లీం కాలనీలో గృహాల్లోకి నీరుచేరడంతో తహశీల్దార్ ఉమారాణి రెవిన్యూసిబ్బందితోకలిసి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల బకాయిలను చెల్లించేంతవరకు పోరాడతాం

**- ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప**



**ఆదోనిలీగల్, అక్టోబరు29, ప్రభాతవార్త;** రాయలసీమ స్పిన్నింగ్ మిల్లు కార్మికుల బకాయిలను చెల్లించేంతవరకు పోరాడుతామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో వేలాది కార్మికులకు జీవనాధారణమైన మూడు స్పిన్నింగ్ మిల్లులు మూతబడ్డాయన్నారు. దీని ఫలితంగా వీటిపై ఆధారపడిన వేలాది మంది కార్మికులు వీధిన పడ్డారన్నారు. కానీ చట్టబద్ధంగా కార్మికులకు రావాల్సిన గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్ చెల్లించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాయలసీమ మిల్లు గోడౌన్స్‌ను నెలకు 5 నుంచి 6 లక్షలకు బాడుగకు ఇస్తున్నా కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు మాత్రం ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే 150 నుంచి 200 మంది కార్మికులకు పీఎఫ్, పెన్షన్ నేటికీ ఇవ్వలేదన్నారు. ఈ దీక్షకు మద్దతుగా వచ్చిన పీఓడబ్ల్యూ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మణి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖండ మాట్లాడుతూ మిల్లు మూతబడి 25 సంవత్సరాలు అయినా కార్మికులు అనారోగ్యం, వృద్ధాప్యంతో చనిపోయారన్నారు. అయినా యాజమాన్యం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, పెన్షన్ అందించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షలో ఐఎఫ్‌టీయూ మండల నాయకులు సౌరప్ప, కుమార్, నారాయణ, మల్లి, ఖాదర్, ఇస్వీ మల్లికార్జున, లింగన్న, కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే బి వి తోనే సాధ్యం




**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** అభివృద్ధి అంటేనే బి.వి కుటుంబ అని పట్టణంలోని 30వ వార్డు ఇంచార్జ్ పట్టణ కోశాధికారి సి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి.వి జయరాగేశ్వర్ రెడ్డి ఆదేశాలతో వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ మ్నోథా తుఫాను వల్ల జాగ్రత్త ఉండాలని, అలాగే ప్రభుత్వం అమలుపరిచిన పథకాల గురించి ప్రజల కు వివరిస్తూ ఎమ్మిగనూరు అభివృద్ధి అంటేనే బి వి జయ నాగేశ్వర్రెడ్డి తోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే వచ్చిన మొదటి లోనే నాలుగు వేలు పెన్షన్ పంపిణీ,సూపర్ సిక్స్,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, రైతు సేవ కేంద్రం ద్వారా యూరియా పంపిణి, 80 సబ్సిడీ తో డ్రోన్లు పంపిణీ, సామాన్య ప్రజలకు చైర్మన్ పదవులు వంటి ఎన్నో హామీలను అమలుపరుస్తూ ఎమ్మిగనూరు ను ఏ పి లోనే నెంబర్ వన్ లో ఉంటుంది అని ఆమె అన్నారు. అలాగే నియోజకవర్గంలోని 122 మంది బాధితులుకు ఒక కోటి పన్నెండు లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ను అందజేశామని అలాగే రాబోయే నాలుగేళ్లలో ఏపీ నెంబర్ వన్ లో ఉంటుందని చంద్రబాబు నాయుడు విజనరి నాయకుడు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## మండలంలో 53 ఇళ్ళను కూల్చిన మొంథా తుఫాన్



**బేతంచెర్ల, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా భారీనష్టాన్ని కలిగించిన మొంథా తుఫాన్ మండలంలో వివిధ పంటలతో పాటు 53 ఇళ్ళను కూల్చివేసిందని బాధితులు వాపోతున్నారు. బేతంచెర్ల పట్టణంలోని దుర్గాపేటలో 2 ఇళ్లు నేల మట్టంఅయ్యా. అలాగే బలపాలపల్లెలో తొమ్మిది ఇళ్ళతోపాటు వివిధ గ్రామాల్లో మిగిలిన ఇల్లు కుప్పకూలాయి. దీంతో అయా ఇళ్ళల్లో ఉన్న నిత్యావసర సరుకులు ఇతర సామాగ్రి పాడవడంతో తీవ్ర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు. అలాగే మొక్కజొన్న, ఇతర పంటలు ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పంటలు నేలకొరిగాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులతో పాటు ఇళ్ళను కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని పలు ప్రజా సంఘాలు ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సాక్షి గణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. స్వామివారికి విశేషపుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## మనేకుర్తి గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కారించాలి



**ఆలూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనేకుర్తి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించాలని సిపిఎం ప్రజా పోరులో భాగంగా బుధవారం గ్రామ సమస్యలపై ప్రజలతో కలిసి సచివాలయం అధికారులైన యశోద, ఉమామహేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ప్రాంతీయ కార్యదర్శి హానుమంతు, సీనియర్ నాయకులు నారాయణస్వామి మాట్లాడుతు గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, 10 రోజులకు ఒకసారి మంచి నీళ్ళు వస్తున్నాయని, గ్రామంలో అనేక కాలనీలలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు కాలువలు పూడిపోయాయని దీంతో ధుర్గంధంతో అల్లాడి పోతున్నారని, గ్రామ చుట్టుప్రక్కల వంకలు, వాగులు ఉండడంతో వర్షం వస్తే పొలాలలకు రైతులు వెళ్ళలేని పరిస్థితి ఉందనిచ, మూడు సంవత్సరాలుగా మూడు వంకలకు కల్వర్టులు నిర్మించాలని కోరిన పట్టించేకోవడంలేదన్నారు. వీధిలైట్లు, గ్రామంలో కూటిపోయిన పశువుల ఆస్పత్రిని వెంటనే నూతన భవనం నిర్మించాలని వారు కోరారు. సిపిఎం మండల నాయకులు కృష్ణ, ఈరన్న, పరమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**వెల్దుర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఈ నెల 31న నిర్వహించే ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా,మండల నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో బుధవారం యేసయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కర్నూలు జిల్లా నాయకులు నాగమద్దయ్య, రామాంజనేయులు, మండల నాయకులు మాధవస్వామి, రామాంజనేయులు,అనిల్,గిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 44 కార్మికచట్టాలను రద్దు చేసిందన్నారు.ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం రోజున కార్మికులంతా ఏకమై జెండాను ఎగురవేసి,సభలు నిర్వహించాలని వారు కోరారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

**హాలహర్వి, అక్టోబరు 29, ప్రభాతవార్త;**

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని ఏఈఓ జిలాన్‌బాషా అన్నారు. బుధవారం మండలకేంద్రమైన హాలహర్విలో పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణణగా పంటలకు సోకిన చీడ, పీడ తెగుళ్ల నివారణ కోసం రైతులు వ్యవసాయశఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా మండలంలోని పంట నష్టంపై సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకే పంట నష్టపరిహారం, పంటల బీమా వస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో రైతుసేవా కేంద్రాల్లో రైతులు పంటల నమోదు చేసుకోవాలని సూచించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు వెంకటలక్ష్మి, మనోజ పాల్గొన్నారు.

# పగిడ్యాల మండలంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షం

**: జలమయమైన కాలనీలు ఆందోళన చెందుతున్న ప్రజానికం : కాలనీలలో జెసిబితో సత్వరచర్యలు చేపట్టిన అధికారగణం**



**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ వల్ల ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. మొక్కజొన్న పంట నూర్పిడి చేసి అరబెట్టడంతో తడిసిముద్దకావడం, కొన్ని చోట్ల మొలకలు ఎత్తిడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. " మూల్గేనక్కపై తాడికాయపడ్డ " సందంగా తమ పరిస్థితి నెలకొందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం 10 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారములో జనం జీవనయానం చేశారు. అందుకు నిదర్శనం పగిడ్యాల మండలం. మండలంలో 87.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైయిందనీ అధికారులు వెల్లడించారు. లొతట్టు పాంతాలలోని కాలనీలు కొన్ని జలమయం అయ్యాయి. నెహ్రూనగర్, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, బీరవోలు, ఆంజనేయనగర్, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట,ఎన్. గణపురం, ఎం.గణపురం గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలలోని కాలనీలలో రోడ్లు ఉన్నా డ్రైనేజి కాలువలల నిర్మాణం చేపట్టకపోవడం. దీనికితోడు డ్రైనేజికాలువలలో మట్టిపూడుకునిపోవడం వల్ల రోడ్లపై వర్షంనీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. నెహ్రూనగర్‌లోని ఎస్సీ, బీసీ కాలనీలలో వర్షంనీరు రోడ్డుపై ప్రవహించడంతో ఆయా కాలనీవాసులు సతమతమైపోయారు. మండల కేంద్రమైన పగిడ్యాలలోని జిన్నువీధిలో డ్రైనేజికాలువ మట్టితో పూడుకపోవడంతో వర్షంనీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులతో సతమైపోయారు వర్షంనీటితో జలమయం అయిన కాలనీలలో వర్షంనీరు నిల్లవుండకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందిజరగకుండా అధికారగణం జెసిబీ సహాయంతో మట్టిని తొలగించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. పగిడ్యాల జిన్నువద్ద జెసిబితో మట్టితో



కూరుకుపోయిన మట్టిని ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు అక్కడే ఉంటి మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి వీరన్నగౌడు, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న దగ్గర వుండి మట్టిని తొలగించడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు డ్రైనీకాలువలో యధాతథంగా వర్షంనీరు ప్రవహించడంతో సమస్య పరిష్కారించడంతో కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు. మండలంలోని వివిధగ్రామాలలో ఏలాంటి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంచాయతీ కార్యదర్శుల, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో తగిన చర్యలు చేపట్టామనీ మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ తెలిపారు.

## భవనాశి నదిలో వ్యక్తి గల్లంతు

**- అచూకి కోసం పోలీసుల గాలింపు**



**పాములపాడు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలం నాగంపల్లి గ్రామానికి జల్లా నాగేశ్వరయ్య, వెంకటేశ్వర్లు పాములపాడు నుండి నాగంపల్లికి వెళ్తున్న సందర్భంలో భవనాశి నది దాటేందుకు మోటార్ సైకిళ్‌పై వెళ్లారు. భవనాశి ఉధృతికి ప్రవాహంలో కొట్టుకుపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని ఎస్ఐ సురేష్‌బాబు అధ్వర్యలో గాలింపు చేపట్టగా వెంకటేశ్వరు అనే వ్యక్తి ఓ చెట్టును పట్టుకోవడంతో ఆతన్ని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. మరో వ్యక్తి జల్లా నాగేశ్వరయ్య అచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరిద్దరు పాములపాడు పందుల మెడిసిన్ కోసం వచ్చి తిరిగి వెళ్తుండగా ఈఘటన చోటుచేసుకుంది.

## బాధితులను పరామర్శించిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** పత్తికొండ,వెల్దుర్తి మండలానికి సంబంధించిన పలువురు అనారోగ్యానికి గురై కర్నూలు ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుప త్రుల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి బుధవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెల్దుర్తి మండలం నరసాపురం గ్రామ వాసి రేవతి,ఆర్యవర్ధిని,బోగోలు ఎంపిటిసి కూతురు ప్రణవి,గువ్వలకుంట్ల అనితను ఆమె పరామర్శించారు.కర్నూలులోని కిమ్స్ వైద్యశాలలో బ్రెయిన్ సమస్యతో వైద్యం చేయించుకుంటున్న వెల్దుర్తి పట్టణానికి చెందిన వైకాపా జిల్లానాయకులు ఆగస్టీన్‌ను,అనారోగ్యానికి గురైన పత్తికొండ మండలం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు పాలబాషను మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట వైకాపా నాయకులు నర్సాపురం క్రిష్ణారెడ్డి,మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకోండి



**తుగ్గలి,అక్టోబర్ 29,ప్రభాతవార్త:** పేదలందరికి పక్కా గృహాలు నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న (పిఎం2.0) ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా కొత్త గృహాల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో విద్యామోహన్, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ మధు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నూతనంగా గృహాల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకునే లబ్దిదారుల కొరకు ఇంటి పట్టా, క్యాస్ట్, ఆదాయ సర్టిఫికెట్ లు తమ పరిధిలోని సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు అందజేయాలన్నారు. నూతన గృహాలకు కేంద్ర ప్రభుత్వం యూనిట్‌కు కాస్ట్ రూ.1లక్ష, ఉపాధి హామీ పథకం ద్వారా రూ.27వేలు, టాయిలెట్‌కు రూ.12 వేలు, మొత్తం రూ. 1లక్ష 59వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2019-24 మధ్య కాలంలో ఇల్లు మంజూరు అయిన లబ్దిదారులందరు మార్చి 2026 లోపు తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

## కొలనుభారతి క్షేత్రం అభివృద్ధిలో ఎమ్మెల్యే చొరవ అభినందనీయం

**- కాకునూరు శారదా పీఠం పీఠాధిపతి**



**నందికొట్కూరు,అక్టోబరు 29,ప్రభాతవార్త:** ఎంతో ప్రసిద్ధి గాంచిన కొలను భారతి క్షేత్రం అభివృద్ధిలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రత్యేక చొరవ చూపడం అభినంధనీయమని కాకునూరు పీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి అన్నారు. అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువతో సన్మానించి అభినంధించారు. ప్రత్యేకంగా క్షేత్రం అభివృద్ధిపై అసెంబ్లీ సమావేశంలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తసుకెళ్ళడం చాలా సంతోషకరమని స్వామి తెలిపారు. శ్రీశైలం దేవస్థానం పరిధిలోరి కొలను భారతి క్షేత్రం చేర్చడంతో అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. ఇలాగే క్షేత్రం ప్రత్యేక చొరవ చూపి భక్తులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని స్వామి ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఠాధిపతి స్వామిని సన్మానించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

## టిడిపి సమన్వయ కమిటీ సమావేశం



**ఆలూరు,అక్టోబరు 29,ప్రభాతవార్త:** స్థానిక వాసవి కళ్యాణ మండపంలో బుధవారం తెలుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభను టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఏపి సీడ్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి హాజరయ్యారు. త్వరలోనే అన్ని మండలాల నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకొని టిడిపి నూతన మండల కమీటీలను ఏర్పాటు చేస్తామని వైకుంఠం జ్యోతి తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజక వర్గంలోని అన్ని మండలాల జడ్పీటిసి, ఎఉంపిటిసి, సర్పంచ్ ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వెతుక్కుంటు వస్తాయని,10 రోజులలో కమీటీలు, క్లస్టర్, బూతు కమిటీలు ఏర్పాటు చేయాలని సీడ్ కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు,.

## టెట్ పై రివ్యూ పిటిషన్ వేసినందుకు హర్షం వ్యక్తం చేసిన ఎస్టీయు



**పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు టెట్ లో తప్పనిసరిగా అర్హత సాధించాలనే అంశంపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఎస్టీయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కె.సత్యనారాయణ, కె.నారాయణ, జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బలరాం, ఆర్థిక కార్యదర్శి మారుతి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ సత్యనారాయణ మాట్లాడుతు ఇన్ సర్వీస్ టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయడం సంతోషకరమని, 2011కు ముందు డిఎస్సీల ద్వారా ఎంపికైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఆంధోళనను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రివ్యూ పిటిషన్ వేయడం ఆనందకరమన్నారు. వెంటనే ప్రభుత్వం కార్యచరణ మొదలు పెట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తుగ్గలి అధ్యక్ష కార్యదర్శిలు సంజీవయ్య, సూరి, మద్దికెర మండల నాయకులు బీరప్ప, వెంకటరాముడు, చెన్నకేశవరావు, కౌలుట్లయ్య, మండ్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## పప్పు శెనగ పంట రైతులను ఆదుకోవాలి



**ఆస్పరి, అక్టోబరు 29,ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ వర్షాల కారణంగా నష్టపోయిన పప్పు శనగ పంట రైతులను ఆదుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి, అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పప్పు శనగ పంటలను వారు పరిశీలించారు. భారీ వర్షాలకు మండలంలోని జోహారాపురం, చిన్నహోతూరు, చిరుమాన్ దొడ్డి, శంకరబండ, ఆస్పరి గ్రామాలలో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పరి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని కోరారు. రైతు సంఘం నాయకులు వెంకటరాముడు, రామాంజనేయులు, మసాల రవి, నాగరాజు, శ్రీనువాసులు పాల్గొన్నారు.

## నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకుంటాం

**- టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత్‌రెడ్డి**



**రుద్రవరం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు ఏవరు అధైర్యపడవద్దని మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముత్తలూరు సమీపంలో రోడ్డుపై అరబెట్టిన మొక్కజొన్న ధాన్యాన్ని ఆయన పరిశీ లించారు. రైతులు మొక్కజొన్న ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవద్దని నష్టపోయిన మొక్కజొన్న రైతులను అదుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేయడం జరిగిందన్నారు. తుఫాన్ తగ్గిన వెంటనే రైతులందరికి తగిన న్యాయంచేస్తానని సిఎం హామి ఇచ్చారని తెలిపారు. రైతులు ఏ సమస్య ఉన్నా మాదృష్టికి గానీ, అధికారుల దృష్టికి గానీ తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులు పాల్గొన్నారు.

## వరద అంచనాల కోసం అధికారుల సుడిగాలి పర్యటన



**కోవెలకుంట్ల, అక్టోబరు 29,ప్రభాతవార్త :** మొంథా తుపాన్ దెబ్బకు అతలాకుతలమైన గ్రామల్లో కలెక్టరు అదేవాల మేరకు వ్యవసాయ, రెవెన్యు పోలీసు అదికారలు మండలంలో సుడిగాలి పర్యటనలు చేశారు మండలంలోని రెవెవనూరు. కలుగొట్ల, భీమునిపాడు, సంజామల మండలంలోరని ముక్కమల్ల ముదిగేడు, కోవెలకుంట్ల, దొర్నిపాడుమండలాల్లో అదికారులు పర్యటించారు. అక్కడ వరి ఇతర పంటలతో పాటు వరద ముంపు గురించి వారు అరా తీశారు ఇందులో జిల్లా డిఎట, స్థాయిక ఎడిఎ, యండిపిఓ, తహశీలుదారు, ఎఓ, యస్ఐలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడివో భాగ్యలక్ష్మీ



**రుద్రవరం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని యల్లా వత్తుల, కోటకొండ, చిన్నయ్యస్వామి చెంచుగూడెం, మాచినేనిపల్లె గ్రామాలను మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న భారీవర్షాలకు అయా గ్రామాలను ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ బుధవారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ కోటకొండ గ్రామ ఎస్సీ కాలనీని సందర్శించి ఆ కాలనీలో దెబ్బతిన్న మట్టిమిద్దెలను పరిశీలించి అక్కడనున్న వారిని రిహాలిబిటేషన్ సెంటర్‌కు వెళ్లమని సూచించారు. గ్రామాలోల వీధుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పంచాయితీ సిబ్బందికి అదేశాలు జారీచేశారు. మండలంలోని ప్రతిగ్రామంలో పంచాయితీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై ప్రతిఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు. ఈమె వెంట పంచాయితీ కార్యదర్శులు నరసింహావర్మ, విఆర్వో గురుస్వామి, యల్లావత్తుల సర్పంచ్ చంద్రమోహన్, విఆర్ఏలు సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

## వరదపోటుకు తెగిన చేపల వల

**-రూ.3 లక్షల మేర నష్టం -లబోదిబోమంటున్న మత్స్యకారుల సంఘం**



**రుద్రవరం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మండలంలో గత మూడు రోజుల నుంచి మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల కేంద్రం సమీపంలోని పెద్దరాజు చెరువుకు భారీ వరద రావడంతో గత రాత్రి చేపల సంరక్షణకై ఏర్పాటు చేసిన వల తేగి కొట్టుకుపోయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే మత్స్యకారులు పెద్దరాజు చెరువుకు చేపల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన వల తెగిపోవడంతో చెరువులోని చేపలు దిగువకు కొట్టుకుపోవడంతో రూ.3 లక్షలు నష్టం వాటిల్లిందని రుద్రవరం మత స్యకారుల సంఘం లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## వర్షపునీటిలో ఉన్న ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణి

**- మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**



**ఆళ్లగడ్డ, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణం 9వ వార్డు పరిధిలోని గాయత్రీనగర్‌లో గత మూడు రోజుల నుండి కురుస్తున్న మొంథా తుఫాన్ వలన వర్షపునీరు ఇళ్ళలోకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి బుధవారం వర్షపునీరు వచ్చిన ప్రదేశానికి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో చరవాణిలో మాట్లాడి మొంథా తుఫాన్ వలన నష్టపోయిన బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని వారికి తగినన్యాయం చేయాలన్నారు. కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు నరసింహారెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు గంగుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాశి నది

**- ఇస్కాల , చెలిమిల్ల, లింగాల గ్రామాలకు రాకపోకలు బంద్ - ఇస్కాలలో ఇళ్ళలోకి నీరు**

**పాములపాడు, అక్టోబరు 29, ప్రభాతవార్త:**

మొంథా తుఫాన్ మంగళవారం ఉదయం నుండి బుధవారం ఉదయం వరకు కురిసిన భవనాశి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇస్కాల, లింగాల, చెలిమిల్ల గ్రామాలకు అధికారులు రాకపోకలను బంద్ చేశారు. ఇస్కాల గ్రామంలో ఎస్సీకాలనీలోకి భవనాశి నది ఇళ్ళలోకి చేరుకొని కాలనీ అంతా జలమయం అయింది, భవనాశి పరసర ప్రాంతాల పంట పొలాల్లో వర్షపునీరు అగి పంటలు దెబ్బతిన్నాయి. మండలంలోని భానుముక్కల చెరువుకు పై ప్రాంతం నుంచి సిద్దాపురం, కొత్తరామాపురం చెరువులో నీటి ఉధృతి పెరగడంతో భానుముక్కల చెరువు నుండి ఒక్కసారిగా అధికనీరు ఎస్సీ కాలనీ గుండా ప్రధాన రహదారిపై నీరు ప్రవహించడంతో మహిళలు చిన్నారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కృష్ణారావు పేటలో వర్షపునీరు నిల్వఉండడంతో సర్పంచ్ వరప్రసాద్‌రావు, ఎంపీడిఓ చంద్రశేఖర్ జేసిబి సహాయంతో నీరు నిల్వలేకుండా డ్రైనేజి ద్వారా మళ్లించారు.

## జాంబవ సేన ఆధ్వర్యంలో కార్తీక భోనాలు



**కర్నూలు విద్య, అక్టోబరు 29, ప్రభాతవార్త:** కర్నూలు వీకర్ సెక్షన్ కాలనీ అది జాంబవ చారిటబుల్ ట్రస్ట్ శ్రీగురుదత్తపురి స్వాముల వారి సూచనలు సలహాలు ఇచ్చి సందర్శించిన అనంతరం వెల్పుల గోపాల్ మాట్లాడుతూ జానకిరాముడు, పను మల్లయ్య రమేష్, చిన్న పెంచలయ్య, ఆంజనేయులు, పవన్, మద్దిలేటి, పక్కీరయ్య, మౌలాలి, భరత్‌లు కార్తీక మాసం పురస్కరించుకొని భారత సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిభబించేలా హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునే విధంగా మహాశివుని అత్యంత ప్రీతిపరమైన రోజులు ఆదివారం 09-11-2025న ఉదయం 8 గంటలకు శ్రీఉమామహేశ్వర దేవాలయం వీకర్ సెక్షన్ కాలనీ నందు హిందూ బంధువులు పాల్గొనాలని కోరారు.

## పంట కోతలు వాయిదా వేసుకోండి

**- వ్యవసాయ అధికారి జ్యోతి**



**అవుకు రూరల్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కోతకు వచ్చిన పంట పొలాలను వాయిదా వేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి, వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు రవిప్రకాష్, రమాదేవి, మండల వ్యవసాయ అధికారి జ్యోతి బుధవారం అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావిత పొలాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి మాట్లాడుతూ పొలాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వవుండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మొక్కజొన్న పంట కోతలు వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని పంట కోతలు చేసినట్లయితే ధాన్యం మొలకెత్తకుండా ఉప్పు ద్రావణం పచికారిచేసుకోవాలని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వర్షం తగ్గిన తరువాత పొలాల్లో 25 కేజిల యూరియా, 25 కేజిల పోటాష్ ఎరువులను చల్లుకోవాలని అధికవర్షాల కారణంగా వరిలో ముఖ్యంగా వచ్చే మాని పండు తెగులకి ప్రొపైకానాజోలు అగ్గి తెగులుకు ప్రొసైక్లోజులు 0,6 గ్రాములు/లీటరు నీటిలో కలిపి రసాయనాన్ని పిచికారి చేసుకోవాలని తెగుళ్ల సోకకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. తరువాత వేయబోయే శనగ పంటకు ఎండు తెగులు సోకకుండా ట్రైకోడేర్మావీరిడితో విత్తనశుద్ధి చేసుకోని విత్తుకోవాలని తెలిపారు. గ్రామంలో వరదనీటి ముంపుకు గురైన వారి పొలాలను సందర్శించడం జరిగింది. వరిపొలాల్లో ఆకుముడత పురుగు ఎక్కువ ఉన్న కారణంగా కార్టప్ హైడ్రోక్లోరైడర్ గుళికలు చల్లుకొని పంట పురుగుల నుండి రక్షించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీకాంత్, విఏఏ సుమ పరిమళ, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మహానంది, అక్టోబరు 29, ప్రభాతవార్త:** మహానంది మండలం నందిపల్లె మెట్ట ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం సీతారామాపురం గ్రామానికి చెందిన చింతపూత చిన్న నరసింహుడు (71) రోడ్డు వెంట వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈప్రమాదంలో వృద్దుడు అక్కడికక్కడే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

**- ఎస్‌బిఐ మేనేజర్**




**బనగానపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని బనగానపల్లె పట్టణంలోని కబ్సా ప్రాథమిక పాఠశాలలో స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా బనగానపల్లె శాఖ మేనేజర్ టిఎస్ నవీన్‌కుమార్ తెలిపారు. పండ్ల మొక్కలను ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు సత్యప్రకాష్‌కు అందించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా సామాజిక సేవలో భాగంగా పాఠశాలలు, దేవాలయాలు మొదలైన స్థలాల్లో మొక్కలను పెంచాలని ఆయన సూచించారు. దుమ్ముదూళి, వాహనాల కాలుష్యం వల్ల గాలిలో కార్బ్‌డైయాక్సడ్ వెళ్లి ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధుల సంక్రమించడం, అందుచే అక్సిజన్ శాతాన్ని పెంచేందుకు మొక్కలు సహాయపడతాయని తెలిపారు. స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు సబ్సిడీ రూపంలో అందిస్తు రైతులకు, ఉద్యోగులకు, ఆర్థికంగా ఆదుకోవడానికి రుణ సౌకర్యాలు స్టేట్ బ్యాంకు అందిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు విద్యా రుణాలు కూడ అందిస్తుందన్నారు పర్యావరణాన్ని పరిరక్షించడంలో సామాజిక పాత్ర ప్రధానమైందని చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు సత్యప్రకాష్, స్టేట్‌బ్యాంకు ఇండియా ఫీల్డ్ అఫీసర్ చంద్ర, ఓబుల్‌రెడ్డి, శేషా వలి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మంత్రి అదేశముతో వరద ముంపునుండి స్వామినగరు సేఫ్



**కోవెలకుంట్ల, అక్టోబరు 29,ప్రభాతవార్త :** మొంథా తుపాన్ ప్రభావముతో స్వామి నగరు కాలనీ వాసులు జలదిగ్బంధములో చిక్కుకోగ మంత్రి బిసి అదేశముతో ఈఓ ప్రకాశ్ నాయుడు వారిని సేఫ్ చేశారు. కోవెలకుంట్ల పట్టణంలోని స్వామి నగరు తుపాన్ దెబ్బకు జలదిగ్బంధములో చిక్కుకుందని ముంబైయ్‌లో ఉన్న రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డికి పోన్ ద్వానా మొరపెట్టుకున్నారు. దీనితో బుదవారము తెల్లవరాఉజామునే మంత్రి బిసి ఈఓను అలర్టు చేశారు. దీనితో యద్ద ప్రతిపదికన అక్కడకు చేరుకుని జేసిపి సహాయంతో వారిని వరద ముప్పు నుండి సేఫ్ చేశారు అలాగే పంచాయితీ సిబ్బంది మూడు రోజులుగా పనులు లేక పస్తులున్న కూలీలకు అహార పొట్లాలు అందించారు.

## ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

**- వంట నిర్వాహకులతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలి**



**హాలహర్వి, అక్టోబరు29, ప్రభాతవార్త;** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న హాలహర్వి ఎంఈఓ ఈరన్న, హెచ్ఎం రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు, ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్‌లు జిల్లా అధికారులను కోరారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎంఈఓ ఈరన్న వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎంఈఓ ఈరన్న విధులకు దుమ్మా కొట్టి తన సొంత పనులకు వెళ్తున్నారన్నారు. అలాగే పాఠశాలలో వంట చేసే నిర్వాహకులతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడన్నారు. అక్రమ వసూళ్ల చేస్తుండడంతో పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి ఎంఈఓ ఈరన్నపై చర్యలు తీసుకోవాలన్నారు.

## దళిత ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల గాదిలింగ**



**హాలహర్వి, అక్టోబరు29, ప్రభాతవార్త;** దళిత ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల గాదిలింగ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన హాలహర్విలో దళిత ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి గారిపై జరిగిన పాశవిక దాడిన నిరసిస్తూ నవంబర్ 1న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో దళితులకు రక్షణ కరువయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల ఆత్మగౌరవం కోసం నిర్వహిస్తున్న సభకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు దళితులు భారీగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. నాయకులు మహేష్, కిషోర్, ఉచ్చురంగప్ప, గంగాధర్, సుధాకర్ పాల్గొన్నారు.

## గిరిగేట్ల లో కూలిన మట్టి మిద్దె




**తుగ్గలి,అక్టోబరు 29,ప్రబాతవార్త:** మండల పరిధిలోని గిరిగేట్ల గ్రామంలో బుధవారం మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షానికి మట్టి మిద్దె హఠాత్తుగా కుప్పకూలింది. ఆ సమయానికి ఎవరు లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బోలా రంగస్వామి, బోలా సుజాత దంపతులు వ్యవసాయ చేసుకుంటు వారికి ఉన్న మట్టిమిద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఇంటి మిద్దె ఒక వైపు మట్టి మిద్దె కూలి పోవడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు మిగిలిన మట్టిమిద్దెకు కర్రలు సహాయంతో పైకప్పుకు పోటీ పెట్టి బిక్కుబిక్కుమంటూ అందులో జీవనం చేస్తున్నారు. ఆర్థిక స్థోమత లేని ఆకుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని వెంటనే ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని భాధితులు కోరారు.

## మొక్కజొన్న వరిపంటలు సాగుచేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలి - ఎఓ



**పగిడ్యాల, అక్టోబరు 29,ప్రభాతవార్త :** మొక్కజొన్న వరి పంటలు సాగుచేసిన రైతులు అప్రమత్తంగా వుండాలనీ మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ అన్నారు. అయన బుధవారం రైతులతో మండల వ్యవసాయ అధికారి మొంథా తుఫాన్ వలన కలిగే సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ మండలంలో వేసినటువంటి మొక్కజొన్న వరి, పంటలు వేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలనీ, మొక్కజొన్న పంటలను తుఫాన్ ఉధృతి తగ్గిన అనంతరం కోతలు కోయడం మంచిదన్నారు. అదేవిధంగా మొక్కజొన్న పంటలను కోత కోసి ఆరబెట్టుకునే రైతులు జాగ్రత్తగా టార్పిలిన్ కవర్లతో కప్పుకోవాలన్నారు. పొలంలో నీటి నిల్ల ఎక్కువకాకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. మొంథా తుఫాన్ వలన పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించాలనీ ఆర్ఎస్‌కె సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ సూచించారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ



**మద్దికెర, అక్టోబరు29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ఎస్ఐ విజయ్‌నాయక్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు విజయ్‌ప్రసాద్ యాదవ్ నవంబర్ నెలలో జరిగే షష్టి ఉత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందికి పట్టు వస్త్రాలు, స్వామివారి ఫోటో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

